# కారు గుర్తుకు ఓటేయాలి




జహీరాబాద్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు, ఎన్నికల ఇన్‌చార్జి దేవీప్రసాద్‌రావు, టీఎస్‌డీసీ చైర్మన్ తన్వీర్, డీసీఎంఎస్ చైర్మర్ శివకుమార్

- ఢిల్లీ పార్టీలకు దిమ్మె తిరగాలి
- కాంగ్రెస్ 60 ఏండ్లుగా ఏమి చేసింది?
- ప్రధాని మోదీ తెలంగాణకు ఏమి ఇచ్చాడు?
- సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమం
- 10 ఏండ్ల పాలన చూసి ఓట్లు వేయండి..
- బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు
- ఊరూరా ముగిసిన ఎన్నికల ప్రచారం

జహీరాబాద్/ న్యాల్‌కల్/ కోహీర్, నవంబర్ 28 : ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం పని చేసే బీఆర్ఎస్‌కు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, రాష్ట్ర బేవరేజస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, ఎన్నికల ఇన్‌చార్జి దేవీప్రసాద్‌రావు, టీఎస్‌డీసీ చైర్మన్ తన్వీర్, డీసీఎంఎస్ చైర్మర్ శివకుమారు పిలుపునిచ్చారు. మంగళవారం జహీరాబాద్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడారు. 60 ఏండ్ల కాంగ్రెస్ పాలన, 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలన చూసి ఓటేయాలని కోరారు. 1969 నుంచి తెలంగాణ కోసం ఉద్యమలు చేస్తే కాంగ్రెస్ ఎందుకు ప్రత్యేక రాష్ట్రం ఇవ్వలేదన్నారు. జహీరాబాద్ రోడ్‌షోలో ప్రియాంకగాంధీ మాట్లాడుతూ.. కర్ణాటక తరల్లో తెలంగాణను అభివృద్ధి చేస్తాం..కాంగ్రెస్‌కు ఓట్లు వేయాలని చెప్పారని, కర్ణాటకలో పాలన ఎలా ఉందో? ఒకసారి చూడాలన్నారు. 3 గంటలు కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ కావాలా? 24 గంటలు నాణ్యమైన కరెంట్ ఇచ్చే బీఆర్ఎస్ కావాలో ఆలోచన చేసి ఓటేయాలని సూచించారు. ప్రజా సంక్షేమం కోసం పని చేస్తున్న బీఆర్ఎస్‌ను ఆశీర్వదించి, స్థానిక వ్యక్తి మాణిక్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గీతారెడ్డి ఎమ్మెల్యేగా ఉండి ఎక్కడ ఉన్నారో ప్రజలకు తెలుసని తెలిపారు. స్థానికేతరులను గెలిపిస్తే పనుల కోసం హైదరాబాద్‌కు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. శాసనసభ ఎన్నికలు ఢిల్లీ దొరలు..తెలంగాణ ప్రజల మధ్య జరుగుతున్నాయన్నారు. తెలంగాణ వనరులు దోపిడీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తుందని.. అలోచన చేసి ఓట్లు వేయాలన్నారు. 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓట్లు వేసి మాణిక్‌రావును ఆశీర్వదించాలని కోరారు. సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జి.గుండప్ప, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకల్ సుభాశ్, బీఆర్ఎస్ నాయకుడు బాల్‌రాజు తదితరులు ఉన్నారు.

**మాణిక్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలి**

న్యాల్‌కల్ మండలంలోని గుంజోట్టి, ముంగి, మిర్జాపూర్(ఎన్), మామిడ్గి, మెటల్‌కుంట, హద్నూర్, న్యాల్‌కల్, చాల్కి, డప్పూర్, మల్గి, చీకుర్తి, టేకూర్, ఆత్నూర్, ఖలీల్‌పూర్, మల్గి, మిర్జాపూర్(బీ) గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టో గురించి ప్రజలకు వివరించి, కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా కొనింటి మాణిక్‌రావును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు**

న్యాల్‌కల్ మండలం రుక్మాపూర్ పంచాయతీలోని తండాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ నాయకుడు నర్సింహారెడి, మాజీ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సమంక్షేమ సాధ్యమని, ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేసి మాణిక్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం**

కోహీర్ మండలంలో మాణిక్‌రావుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి మాణిక్‌రావును అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



న్యాల్ కల్ : బీఆర్ఎస్‌లో చేరిన రుక్మాపూర్ తండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



న్యాల్ కల్ : మామిడ్గిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు

# పటాన్‌చెరులో బీఆర్ఎస్ భారీ ర్యాలీ

పటాన్‌చెరు, నవంబర్ 28 : పట్టణంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డితోపాటు వేలాదిగా బీఆర్ఎస్ శ్రేణులు తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి జీఎంఆర్ ఫంక్షన్‌హాల్ వరకు ర్యాలీ కొనసాగింది. ర్యాలీలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకుసాగారు. బీఆర్ఎస్ శ్రేణులు ఎమ్మెల్యేను భారీ గజమాలతో సత్కరించారు. ఎమ్మెల్యే సతీమణి గూడెం యాదమ్మ కూడా ర్యాలీలో పాల్గొని ప్రజలను ఆకట్టుకున్నారు. 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, ఏఎంసీ చైర్మన్ విజయ్‌కుమార్, మాజీ కార్పొరేటర్లు సఫాన్ దేవ్, శంకర్‌యాదవ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అఫ్జల్, నాయకులు పాల్గొన్నారు.



పటాన్‌చెరులో విక్టరీ సింబల్ చూపిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి యాదమ్మ



పటాన్‌చెరులో నిర్వహించిన ర్యాలీకి భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు

## పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్ల పరిశీలన



న్యాల్ కల్‌లో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో వెంకట్‌రెడ్డి

న్యాల్‌కల్, నవంబర్ 28 : మండలకేంద్రం న్యాల్‌కల్‌తోపాటు రాఘవాపూర్, హుమ్నాపూర్, ఇబ్రహీంపూర్, చాల్కి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో, సెక్టోరియల్ అధికారి వెంకట్‌రెడ్డి పరిశీలించారు. మంగళవారం కలెక్టర్ ఆదేశాలతో గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి, వసతులను పరిశీలించారు. ఈ నెల 30న జరుగనున్న ఎన్నికలకు సంబంధించి ఎక్కడా ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, ర్యాంపులు, మరుగుదొడ్లు, మూత్రశాలలు తదితర సౌకర్యాలను పరిశీలించారు. ఆయన వెంట ప్రజాప్రతినిధులు, కార్యర్శులు ఉన్నారు.

## ఓటమి భయంతో దౌర్జన్యం

- కాంగ్రెస్ నాయకులది రౌడీ రాజకీయం
- దామోదర్ ఖబడ్దార్ : క్రాంతికిరణ్ హెచ్చరిక
- సీఎం సభను చూసి ఓర్వలేక కాంగ్రెస్ కుట్రలు
- డిసెంబర్ 3వ తేదీ వరకు ఓపికపట్టు

అందోల్, నవంబర్ 28 : రేపు జరుగనున్న ఎన్నికల్లో ఓటమి ఖాయం కావడంతో కాంగ్రెస్ నాయకులు రౌడీ రాజకీయాలకు తెరలేపుతూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని.. రౌడీ రాజకీయం చేస్తే సహించేదిలేదని.. కాంగ్రెస్ అభ్యర్థి దామోదరను అందోల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతికిరణ్ హెచ్చరించారు. మంగళవారం ప్రచారం ముగిసిన తర్వాత మండలంలోని కొండారెడ్డిపల్లి నుంచి జోగిపేటకు వస్తున్న క్రమంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఎర్ర మాణిక్యంతోపాటు అతడి కుటుంబ సభ్యులు తమ వాహనాలను అడ్డుకునేందుకు యత్నించారని గ్రామస్తులు వారిపై తిరగబడ్డారు. దీంతో కాంగ్రెస్ నాయకులు అక్కడి నుంచి పారిపోయరన్నారు. జోగిపేటలో జరిగిన సీఎం సభకు హాజరైన జనవాహినిని చూసి కాంగ్రెస్ నాయకులకు ఓటమి భయం పట్టుకున్నదని, దీంతో రౌడీ రాజకీయాలకు తెరలేపుతూ ప్రశాంత వాతావరణాన్ని పాడు చేస్తున్నారని చంటి క్రాంతికిరణ్ ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసినా, రౌడీ రాజకీయాలకు పాల్పడినా అందోల్‌లో మూడోసారి ఓటమి తప్పదని చంటి క్రాంతికిరణ్ జోస్యం చెప్పారు. డిసెంబర్ 3వ తేదీ తర్వాత అందోల్ ప్రజలు దామోదర్‌ను పూర్తిగా మరిచిపోతారన్నారు. డిసెంబర్ 3వరకు నువ్వు ఓపిక పట్టు...నీ గుండాలను అదుపులో పెట్టుకో అని చంటి క్రాంతికిరణ్ సూచించారు. అందోల్ నియోజకవర్గంలో నీ రౌడీ రాజకీయం సాగదని.. చిల్లర రాజకీయాలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. కాంగ్రెస్ నాయకుల రౌడీ రాజకీయాలు అందోల్ ప్రజలకు అవసరం లేదని, అన్ని రకాలుగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బీఆర్ఎస్‌కే అండగా ఉంటారని చంటి క్రాంతికిరణ్ పేర్కొనారు. ఎన్నికల సమయంలో ప్రజలు ఆగం కావొద్దని సూచించారు. రేపు ఓటేసే ముందు అలోచించాలని, మీకు అన్ని రకాలుగా అండగా ఉండే కారు గుర్తుకు ఓటేసి సీఎం కేసీఆర్, బీఆర్ఎస్‌కు అండగా ఉండాలని కోరారు.

**అభివృద్ధి చేశాం... అండగా ఉండండి**

ఐదేండ్లలో అందోల్ ఎంతో అభివృద్ధి చెందిందని, కొత్త పంచాయతీ అయినా కొండారెడ్డిపల్లిలో సైతం దాదాపు రూ. కోటి నిధులతో అన్ని రకాల మౌలిక వసతుతులు కల్పించామని చంటి క్రాంతికిరణ్ గుర్తు చేశారు. కండ్లుండీ అభివృద్ధిని చూడలేని కాంగ్రెస్ నాయకులు కొండారెడ్డిపల్లిలో అభివృద్ధి జరగలేదని పచ్చి అబద్ధాలడుతూ తమను అడ్డుకోవాలనే దురుద్దేశంతో రౌడీలను ఉసిగొలిపారని ఆయన ఆరోపించారు. కొండారెడ్డిపల్లి అభివృద్ధిపై చర్చకు సిద్ధమని ప్రకటించారు. అందోల్ ప్రజలు అమాయకులు కారని, రౌడీ రాజకీయాలకు ఇక్కడ స్థానం ఇవ్వరన్నారు. దామోదర్ రౌడీ రాజకీయాలకు డిసెంబర్3తో చరమగీతం పాడుతారన్నారు. బీఆర్ఎస్ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని.. ఉద్యమాలతో తెలంగాణను సాధించుకున్నామనే విషయం కాంగ్రెస్ నాయకులు మరవొద్దన్నారు. తమకు అభివృద్ధి చేయడమే తెలుసు...అభివృద్ధిని అడ్డుకొనేవారిని తరమడం తెలుసన్నారు. అందోల్ ప్రజలకు మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నానని కాంగ్రెస్ రౌడీ రాజకీయాలను తరిమేసి అభివృద్ధి చేసే బీఆర్ఎస్‌ను ఆదరించాలని కోరారు.